# శ్రీశ్రీ జయభేరి

## జీవితం - సాహిత్యం - రాజకీయాలు

తెలకపల్లి రవి



ప్రజాశక్తి బుక్‌హౌస్

68012

ప్రచురణ సంఖ్య : 1162

ప్రథమ ముద్రణ : నవంబరు, 2010

ద్వితీయ ముద్రణ : ఏప్రిల్, 2011

తృతీయ ముద్రణ : డిసెంబర్, 2011

వెల : రు. 125/-

టైటిల్ : శ్రీరాం కారంకి

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# శ్రీశ్రీ జయభేరి

## జీవితం, సాహిత్యం, రాజకీయాలు

తెలకపల్లి రవి

ప్రజాశక్తి బుక్‌హౌస్

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర

హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013

# విషయసూచిక


| | |
|---|---|
| మరో శతాబ్దంలోకి మహాకవి | 7 |
| ఈ రచన గురించి... | 14 |
| **I. తొలి అడుగులు** | **17** |
| 1. శైశవ రాగమాలికలు... | 19 |
| 2. నడిపించిన నాన్న... | 27 |
| 3. తొలి కవిత | 33 |
| **II. కవితా ప్రభవం** | **37** |
| 4. అభ్యుదయం చూపిన అబ్బూరి | 39 |
| 5. కృష్ణశాస్త్రి, విశ్వనాథ.... | 45 |
| 6. 'ప్రభవ'తో ప్రభవం! | 51 |
| 7. మద్రాసులో చదువూ, సావాసాలూ.. | 59 |
| 8. ఆకలి దశకం..అలజడి శకం | 65 |
| **III. ప్రస్థానం** | **73** |
| 9. జయభేరి | 75 |
| 10. మరో ప్రపంచం... మహా ప్రపంచం... | 79 |
| 11. మంత్రముగ్ధులైన మహామహులు | 83 |
| 12. మహా ప్రస్థానం ప్రచురణ గాథ.... | 91 |
| 13. శైలీ విన్యాసాలు, ప్రయోగశీలత | 97 |
| 14. ప్రస్థాన భాష - రెండు రూపాలు | 107 |
| 15. అధివాస్తవికత.... | 113 |

| | | |
|---|---|---|
| **IV.** | **జీవితం** | **121** |
| 16. | ఉద్యోగపర్వం | 123 |
| 17. | సినిమారంగం | 127 |
| 18. | కుటుంబ జీవితం | 131 |
| **V.** | **ఎర్రజెండా** | **139** |
| 19. | మార్క్సిజమే మహాశక్తి! | 141 |
| 20. | ఎగరేసిన ఎర్రని జెండా! | 153 |
| 21. | మృత్యువుతో మూడో యుద్ధం | 163 |
| 22. | పౌర హక్కులు, సమైక్యత | 179 |
| **VI.** | **విరసం -'విరసం'** | **183** |
| 23 | దిగంబర కవులతో కరచాలనం | 185 |
| 24. | షష్టిపూర్తి సంరంభం | 189 |
| 25. | సన్మాన బహిష్కరణ, విరసం ఏర్పాటు | 201 |
| 26. | వివాదాలు,విభేదాలు | 207 |
| 27. | తెలుగు మహాసభల బహిష్కరణ | 219 |
| 28. | సస్పెన్షన్, విమర్శనా లేఖలు | 223 |
| 29. | విరసం లేని సప్తతి | 229 |
| 30. | ఘెరావ్, తొలగింపు | 231 |
| **VII.** | **విమర్శలు - విశ్లేషణలు** | **243** |
| 31. | శ్రీశ్రీపై విమర్శలు- వాస్తవాలు | 245 |

| | | |
|---|---|---|
| 32. | సాహిత్య జీవులపై విసుర్లు, విశ్లేషణలు | 257 |
| 33. | శ్రీశ్రీ పై పుస్తకాలు | 267 |
| 34. | శ్రీశ్రీ - ఆరుద్ర | 273 |
| 35. | విరసం - శ్రీశ్రీ - చరిత్ర | 281 |
| 36. | యుగకర్త - మనిషి | 285 |
| 37. | వ్యక్తిగతం : విన్నవీ, కన్నవీ, | 293 |
| **VIII.** | **ఆఖరి రోజులు** | **299** |
| 38. | మహాకవి ఆఖరి ప్రసంగం<br>ప్రజల కోసం రచనలు చేయండి | 301 |
| 39. | ఆఖరి రోజులు | 305 |
| **IX.** | **సాహిత్య వారసత్వం** | **309** |
| 40. | చిర దీక్షా తపస్సమీక్షణ... | 311 |
| 41. | సిప్రాలి, మహాకవి హాస్యకేళి! | 319 |
| 42. | మలి ప్రస్థానం- ఖడ్గసృష్టి | 323 |
| 43. | మరో ప్రస్థానం | 327 |
| 44. | వచన శిల్పి | 339 |
| 45. | పాటల బాటసారిగా... | 347 |
| 46. | ముమ్మాటికి వైతాళికుడే! | 353 |
| 47. | శ్రీశ్రీ జీవిత చిత్రం | 355 |
| 48, | అనుబంధం<br>సమీక్షలు... సభలు,<br>శ్రీశ్రీ జీవిత సాహిత్యాలపై చిరదీక్షా తపస్యమీక్షణ | 363 |

# అంకితం



**శ్రీశ్రీ తొలి జీవిత కర్త,**

**పరిశోధనలో అద్వితీయుడు**

**ఆరుద్రకు....**

# I

# తొలి అడుగులు

నా జనని గర్భంలో,

ఆకారం లేకుండా నిద్రిస్తున్న

నా అహంకారానికి

ఆకలి గొల్పించిన నాడో!

నా బహిరంత రింద్రియాలలో

ప్రాణం ప్రసరించగ,

నేనీ భూలోకంలో పడి

సుఖ దు:ఖాలేవేవో

వస్తుంటే తలదాలిచి

ప్రపంచ పరిణాహంలో

ప్రయాణికుడనై

పరివ్రాజకుడనై

విహ్వాలంగా వర్తించే వేళ

అభయ హస్త ముద్రతో నను దరిసిన

నన్ను పునీతుని కావించిన కవితా!

# 1

## శైశవ రాగమాలికలు...



నా గత శైశవ రాగమాలికల
ప్రతిధ్వనులకై
పోయిన బాల్యపు చెరిగిన పదముల
చిహ్నాల కోసం
ఒంటరిగా కూర్చుండి ఊరుపులు
కదిలే గాలికి కబళమునిస్తూ
ప్రమాద వీణలు కమాచి పాడగ
సెలయేళ్లను లేళ్లను లాలిస్తూ
పాతాళానికి పల్టీ కొట్టి
వైతరణీ నది లోతులు చూస్తూ,
శాంతములే, కేకాంతముగా, ది
గ్భ్రాంతిలో మునిగి గుటకలు వేస్తూ,
మెటిక విరుస్తూ ఇటు కూర్చుండిన
నను చూస్తుంటే నవ్వొస్తోందా?
ఉడతల్లారా!
బుడతల్లారా!
ఇది నా గీతం, వింటారా? **(శైశవ గీతి)**

తెలుగు సాహిత్యంలో విరాట్ స్వరూపుడై ఎదిగిన శ్రీశ్రీ పుట్టుక, బాల్యం గురించి చాలా మందికి ఆసక్తి. వాటిని 1947లో ఆరుద్ర తొలిసారి అక్షరీకరించారు. దాన్నే 1962లో *శ్రీశ్రీ యుగం* కవితాసంపుటి ముందు మాటగా 'యుగకర్త చరిత్ర' పేరిట వేశారు. శ్రీశ్రీ షష్టిపూర్తి సంచికలోనూ మొదటి అది వుంటుంది. తర్వాత కాలంలో ఆరుద్ర శ్రీశ్రీ జీవితం తొలి ఘట్టం గురించి పుస్తకమే రాశారు. అది 'వార్త' లో ధారావాహికంగా వచ్చింది. కె.వి.రమణారెడ్డి కూడా శ్రీశ్రీ జీవితం రాయాలని చాలా సంకల్పించారు. బూదరాజు రాధాకృష్ణ సాహిత్య అకాడమీ కోసం తనదైన శైలిలో *'మహాకవి శ్రీశ్రీ'* చాలాకాలంగా అంటూ ఆయన సాహిత్యం జీవితం గురించి రాశారు. ఇక చలసాని ప్రసాద్ చాలాకాలంగా ఆ ప్రయత్నంలో వున్నట్టున్నారు. అయితే ఇన్ని పుస్తకాలు వచ్చినా ఆయన జీవిత పరిణామం కవిత్వ గమనం, అందులో వివిధ రకాల అంశాలు వ్యక్తుల పాత్ర వంటివాటిని కాల క్రమంలో ఒక్క ముఖంగా కథనం చేసింది అరుదు. తనకు తనే ఆత్మచరిత్రాత్మ చరిత్రాత్మ చరిత్రాత్మక నవల అంటూ రాసిన ఆత్మకథలాంటి అనంతంలో, ఆయనా ఆ పని చేయలేకపోయారు. కాకపోతే అందులోనూ వివిధ సందర్భాలలో రాసిన వ్యాసాల్లోనూ, ప్రశ్నలకు ఇచ్చిన జవాబులలోనూ తన గురించి తన పరిణామ క్రమం గురించి అనేక వివరాలు విశేషాలు పొందుపర్చారు. శ్రీశ్రీని రేఖామాత్రంగా నైనా తెలుసుకోవాలంటే వీటన్నిటినీ కలగలపి చూడటం ద్వారానే సాధ్యం.

శ్రీరంగం శ్రీనివాసరావు 1910లో విశాఖపట్నంలో జన్మించాడు. తండ్రి శ్రీరంగం వెంకట రమణయ్య. గణిత శాస్త్రవేత్త. విశాఖపట్నంలోని ఎ.వి.ఎన్. కాలేజీకి అనుబంధంగా ఉన్న హైస్కూలులో ఉపాధ్యాయునిగా, తర్వాత హెడ్మాస్టరుగా పనిచేశారు. ఏట్సు దొర, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావుల సహచరుడైన పి.టి. శ్రీనివాస అయ్యంగారు ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉండేవాడు. తెలుగులో వాడుక భాషా వాదాన్ని 1910లో ప్రారంభించిన వ్యక్తి ఆయన. శ్రీనివాస అయ్యంగారంటే వున్న గౌరవం కారణంగానే తండ్రి తనకు శ్రీనివాసరావుగా నామకరణం చేశాడని శ్రీశ్రీ ఊహించాడు.

"ఈ విశాల విశ్వంలోని విశాఖపట్టణంలో నేను 1910 జనవరి రెండవతేదీని పుట్టానంటుంది నా స్కూల్‌ఫైనల్ సర్టిఫికెట్ పుస్తకం. కాని అది నిజంకాదు, మా నాన్నగారి కల్పన." అంటూ ఆయన అనంతంలో రాశాడు. ఈ పుట్టిన తేదీపైన బోలెడు తతంగం. 1940-50 ల వరకూ కూడా చాలా మంది పుట్టిన రోజులు ఖచ్చితంగా నమోదు చేయకపోవడం తెలిసిన విషయమే. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో. తెలుగు నెలల ప్రకారం లెక్కించడం, బళ్లో చేర్పించేప్పుడు విద్యా సంవత్సరానికి అనుగుణంగా రాయించడం సర్వసాధారణం. శ్రీశ్రీ విషయంలోనూ అదే జరిగింది. జనవరి 2 విద్యావసరాలకు అనుగుణంగా వాళ్ళ నాన్న వేసిన తేదీ. కాకపోతే ఆయన మహాకవి అయిన తర్వాత, షష్టిపూర్తి వరకూ వచ్చాక కూడా ఈ తేదీని నిర్ధారించుకోలేకపోవడమే విశేషం. షష్టిపూర్తి

కూడా జనవరి 2 నే తలపెట్టి తర్వాత మార్చారు. దీన్ని కూడా పెద్ద విశేషంగా ప్రచారం చేసిన వారున్నారు. 'తనకు తెలిసిన తన జన్మకాలం తప్పని తెలియకుండానే పెరిగాడని' బూదరాజు రాధాకృష్ణ జీవిత కథ మొదట్లోనే ఎగతాళి చేశారు![1] తారీఖులు దస్తావేజులు ఇవి కావోయ్ చరిత్ర సారం అన్న కవికి పుట్టిన తేదీ, సంవత్సరం ప్రధానమైనవి కాకపోవడం సహజమే. తను పుట్టిన ఏడాదే అనేక సంబంధం గల ఘటనలు జరగడానికి ఏ సంబంధం లేదని ఆయనే రాశాడు: "గురజాడ కవి ముత్యాలసరాల రచన, బరంపురంలో నానాజాతి భోజనం, తోకచుక్క కనబడడం మొదలయిన సంఘటనలకీ నేను జన్మించిన సంవత్సరానికీ కాకతాళీయమైన సంబంధం తప్ప నేను గర్వించదగ్గ మరే కారణమూ లేదు."

ఏదైతేనేం అంతటి మహాకవి పుట్టిన తేదీ వీలైనంత ఖచ్చితంగా తెలుసుకోవడం మన బాధ్యత గనక (కనీసం ప్రచారంలో వున్నది తప్పని తేలిన తర్వాతనైనా) చలసాని ప్రసాద్ విశేష శ్రమ చేసి శ్రీశ్రీ ఏప్రిల్ 30 న పుట్టాడని తేల్చారు. ఆ మేరకు మునిసిపాలిటీ అధికారిక పత్రం కూడా జత చేశారు. కాకపోతే అది కొత్తగా తయారు చేయించిందే గాని అప్పటిది కాదు.

పుట్టిన తేదీ తెలియక పోయినా పుట్టిన తర్వాత గుర్తున్న విషయాలేమిటో మాత్రం శ్రీశ్రీ బాగానే అక్షరబద్ధం చేశాడు:

"నేను పుట్టిన తర్వాత నా మొట్టమొదటి జ్ఞాపకం మద్రాసులో ఒక ఇంట్లో కుళాయితిప్పి ఆ నీళ్ళతో ఆడుకోవడం. అప్పుడు నా వయస్సు కొన్నినెలలు మాత్రమే. అప్పటికే మా అమ్మగారి అస్వస్థత చాలాముదిరిపోయింది. ఎన్నో వైద్యాలు చేయించిన తర్వాత ఆయుర్వేదంలో దిగ్గంతిలాంటి ధర్మవరం గోపాలాచార్యులుగారికి చూపించడానికి మానాన్నగారు మద్రాసుకు మా అమ్మను తీసుకువచ్చారు. ఆ తర్వాత నా యేణ్ణర్థం వయస్సప్పుడు మా అమ్మ చచ్చిపోయింది.

తల్లిదండ్రులకు బిడ్డలు పుట్టినప్పటికంటే గొప్పవారైనప్పుడే ఎక్కువ సంతోషం కలుగుతుందంటారు. ఇంత గొప్ప బిడ్డను కని చూడకుండానే కన్నుమూసిన ఆ తల్లిపేరు అప్పలకొండ. ఆమె పోయినప్పటినుంచీ శ్రీశ్రీకి తల్లీ, తండ్రీ నాన్నగారే. ఏడిస్తే ఎక్కడ తాను అమ్మా అని ఏడుస్తాడో అని నోటంట ఆ మాట రాకుండా పెంచాడని బంధుజనం చెప్పుకునేవారట.

'నిద్రకు వెలినై, నేనొంటరినై' అని రాసినట్టు ఆయన వంటరితనంలోనే పెరిగాడు. నాన్న తప్ప ఇతర రక్త సంబంధాలను పరిమితంగానే పొందగలిగాడు. ఆ భావనను జీవిత పర్యంతం మోసుకుంటూ తిరిగాడు.

**1. బూదరాజు రాధాకృష్ణ, మహాకవి శ్రీశ్రీ**

"నాకు అటు అక్కలు, అన్నలూ లేరు. ఇటు తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ లేరు. ఒక విధమైన ఒంటరితనంలోనే నా బాల్యమంతా గడిచింది. నిజమే, నేను కొండ మీద కోతిని తెమ్మని అడిగితే మా నాన్న తెప్పించేవాడు. కాని నేను మాతృప్రేమకీ, సోదర ప్రేమకీ, సోదరి ప్రేమకీ దూరంగా బతికేను. అందువల్లనే ప్రేమంటే ఒక అపనమ్మకం నాలో చిన్నప్పటి నుంచీ వర్ధిల్లుతూ వచ్చింది."

కాని తను రాసుకున్న దాన్ని బట్టే అంత దుర్భరమైంది కాదు ఆయన బాల్యం. బహుశా తదుపరి కాలంలో తన జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసి వుంటాడనుకోవాలి కన్న తల్లిలేని కొరత తప్ప ఆయన బాల్యం పుష్కల సంపదలూ ప్రేమాదరణల మధ్యనే గడచింది. ఆయన తాతయ్య శ్రీరంగం సూర్యనారాయణ. వాళ్ల నాన్న పూడిపెద్దివెంకట రమణయ్యను పెంచుకున్న తండ్రి. ఆ ఇంటికి దత్తత వెళ్లడం వల్లనే ఇంటిపేరు మారింది. శ్రీనివాసరావుకు మరో శ్రీ కలిసింది. తాతయ్య సూర్యనారాయణ బుల్లి శ్రీశ్రీని ఒళ్ళో కూచో బెట్టుకుని భారత రామాయణ కథలు చెప్పేవారు. పాటలు పాడించేవారు. తను కళ్లు తెరిచిన నాటికే తాతకు దృష్టి మందగించింది. నానమ్మ పూర్తిగా అంధురాలు. అందుకే ఆవిణ్ణి గుడ్డి మామ్మా అని పిలిచేవాడు. ఆయనకు చిన్నబిడ్డ చేష్టలు వస్తే చుట్ట కాల్చి వైద్యం చేసిన మేనమామ వున్నాడు. తేలు కుడితే నోటితో విషం పీల్చి బతికించిన ఆత్మీయుడైన నౌకరు వున్నాడు. అయినా ఫ్రాయిడియన్ భావాలను ప్రత్యేకంగా స్వీకరించిన శ్రీశ్రీ అదే ధోరణిలో ఈ మాటలు చెప్పుకున్నాడు.

పుట్టిన ఓ ఏడాది లోపు తను చనిపోయి వుండవలసిందనీ, అదే మృత్యువుతో తన మొదటి పోరాటమని శ్రీశ్రీ భావం. "అది నా జీవితాఖ్యానంలో ముఖ్యమైన ఉపాఖ్యానం. నామూడో (లేక నాలుగో) పుట్టిన రోజున తలంటి నీళ్ళు పోయించుకొని మా తాతగారి ఇంటి తలుపు కొడుతుండగా నా ఎడమచేతి చిటికెన వ్రేలిని తేలు కుట్టింది. (నాది చిన్నప్పటి నుంచి ఎడమచేయి వాటం. అక్షరాలు కూడా ఎడంచేత్తో రాస్తూ ఉంటే మానాన్నగారు మానిపించారు) తేలు కుట్టగానే అమ్మా అని అరిచానేమో జ్ఞాపకం లేదు. కాని నన్నెత్తుకున్న మా బంట్రోతు అప్పలస్వామి గభాలని నా చిటికెన వేలు నోట్లో పెట్టుకుని విషమంతా పీల్చేసి ఉమ్మేశాడు."

శ్రీశ్రీ తాత సూర్యనారాయణ స్వయంగా ధనవంతులు. శ్రీశ్రీ పుట్టక ముందో, పుట్టిన కొత్త రోజుల్లోనో తిప్పర్తి వారి వీధిలో యింటి పునాదులు తవ్వుతున్నప్పుడు బిందెలతో బంగారం దొరికిందట. గుడ్డి మామ్మకి మెడనిండా బంగారం ఉండేది. "మామ్మా! అంత బంగారమూ నీకేనా?" అని శ్రీశ్రీ అడిగితే ఆ మర్నాడే తనకు ఒంటినిండా ఆభరణాలు వచ్చేశాయట. చేతికి మురుగులూ, వంకీలు, కాళ్ళకి మువ్వలు, మెడనిండా మొలనిండా నగలు వేసుకుని మురిసిపోయాడు. ముందు మామ్మ, తర్వాత తాత కొద్ది కాలం తేడాతో చనిపోయారు. కాని పసివాడుగా శ్రీశ్రీ ఆమె కాశీకి పోయిందని నమ్మాడు. ఎవరు చనిపోయినా కాశీకి పోతారనుకున్నాడు.

తల్లిలేని కారణంగా ఆయన  ఎందరో తల్లుల పాలు తాగి పెరిగాడు. అంతేగాక ఒక మేకను పెంచి మరీ అవసరమైతే ఆ పాలు కూడా పట్టేవారు. తర్వాత కొంత కాలానికి శ్రీరంగం వెంకటరమణయ్య గజపతి నగరంలోని ఒక తాసిల్దారుగారి కుమార్తె సుభద్రమ్మను రెండో పెళ్ళి చేసుకున్నాడు. సవతి తల్లిని రాక్షసిగా అందరూ ఎందుకు చిత్రిస్తారో తన కర్థంకాదని, 'మా సుభద్రమ్మ నా పాలిట దేవత' అని శ్రీశ్రీ అదే పనిగా రాశాడు. తన తొలి కావ్యం ప్రభవ ఆమెకే అంకితమిచ్చాడు.

**"నా శిశుత్వాజ్ఞాన వేళ**

**నష్ట మాతృ చరిత్ర నెఱుఁగను**

**తావకానిర్వాచ్యసద్వా**

**త్సల్యమునఁ దల్లీ !**

**ఇపుడు నీవు గతించినంతట**

**నెచటతెలియని లోపమొదవెడు**

**ఇవి నితాంతాజ్ఞాతన నిష్ఠుర**

**దివసనిచయములు"**

అని కృతజ్ఞతగా రాశాడు.

అయితే తాను తల్లి ప్రేమను ఎక్కడా సెంటిమెంటలైజ్ చేయలేదని ఆయన పని గట్టుకుని చెప్పుకోవడం విశేషం. వాస్తవానికి మహాప్రస్థానంలో మాతృత్వ భావన ప్రతి చోటా ప్రత్యక్షమవుతుంది. *(చూ : శ్రీశ్రీపై ఫిర్యాదులు అధ్యాయం)*

శ్రీశ్రీ అయిదో ఏట ఉపనయనమూ, అక్షరాభ్యాసమూ జరిగాయి. ఉపనయనం తిరుపతి కొండ మీద జరిగింది. విశాఖపట్నంలో గోదావరయ్య బడిలో శ్రీనివాసరావు ఓనమాలు దిద్దాడు. అదో అరుగుబడి. 1918లో ఎనిమిదవ యేట శివరామయ్య గారి స్కూల్లో ప్రాథమిక విద్య అభ్యసించాడు. 1920 దాకా ఈ బడిలోనే చదువుకున్నాడు. కారణాలేమైనా శ్రీశ్రీ అనుకోగానే గుర్తుకు వచ్చే మరో ఇద్దరు సాహిత్య ప్రముఖులు ఆరుద్ర, నారాయణ బాబులు ఆయనకు బంధువులు. ఆరుద్ర నాన్న భాగవతుల నరసింగరావు శ్రీశ్రీకి పెదబావ. ఆయన పుట్టినప్పటి నక్షత్రాలు వగైరాలను లెక్కవేసి రాసి పెట్టినవాడు. శ్రీశ్రీ చినతాత సుందర రామయ్య తన అన్నలాగే వెంకట సోమయాజుల్ని దత్తు తెచ్చుకున్నాడు. ఆ సోమయాజులు కొడుకే  శ్రీరంగం నారాయణ బాబు. అలా అన్న వరుసవుతాడు. అయితే ఈ త్రయం బంధువులుగా కంటే సాహితీ మిత్రులుగానే ఎక్కువ సన్నిహితంగా మెలిగారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Sri+Sri+Jayabheri](http://kinige.com/book/Sri+Sri+Jayabheri)

* * *